హా! హా! రాక్షసకుల వినాశము! సురేంద్రుని పరాభవించిన మేఘనాదుండు మడిసె. అవార్య శౌర్యబలసాహసుండగు కుంభకర్ణుండును కాలవశంవదుం డయ్యె. మాల్యవదాది రాక్షసవీరనాయకులు శరతల్పము నలంకరించిరి. చతుర్దశ భువనవిద్రావణుండు రావణుండును పరాభూతభుజవీర్యుండై రణక్షోణిశాయి యయ్యె.

శా. కైలాసేశ్వరు నెంతయుం బడఁకఁగాఁ జేత నూఁగించి ది
క్పాలశ్రేణికి నాజ్ఞ నిచ్చి మునులన్ గారించి దైత్యేంద్రక
న్యాళిం దెచ్చి నవగ్రహంబులను గారాగారమం దుంచి శౌ
ర్యాలంబంబుగ రాజ్యమేలిన సురేంద్రారాతియుం గూలెఁగా.

వీరవతంసులకు విరోధిసైన్యంబులఁ జెండాడి విజయలక్ష్మిని గైకొనుట గాక యాతోన్నచిత సుగుణంబు నొందిన స్వర్గభోగిలాలసులనుట ధర్మమయ్యును గాని, రాక్షసయోధులకు ఇంతటి యధఃపతనము తగునా!

చ. మరణము నైజమెల్లరికి, మానవయోగ్యులు సాహసాంకులౌ
సురనికరంబు, లట్టికి శూరులునై యొసఁగ (?) నతెన్ను, గా
ని రణమునన్ నరాధములు నశ్చలయోధవతంసు లట్టి వా
నరులు నశల్ జయించిరి నా కుదిరెం జుడీ లజ్జ పెల్లుగన్.

దండకాటవి రాముఁడు నా యనుజుఁడు చెప్పగా గోలుఁ బడఁగనిచ్చి రావణానిం బుద్ధి గొల్పి సీతం దెచ్చినందున యీ మహాపాతకంబున రాక్షసకుల వినాశం బయ్యె ననియు దైత్యాంగనలు నన్ను దూషింతురు. ఆ యంగవైకల్య కథాసుధాసముద్రము ఆసురకులవినాశ సంతాపవహ్నిని శాంకవంక యై నా చిత్తము దగ్ధముఁ జేయుచున్నది. దైత్యకుల క్షయకారకురాల నేనా? హా! ఘోరకాలము. కాను; కాను; సుమిత్రాత్మజుండగు లక్ష్మణుఁడు ప్రతిపక్షభూపాలుఁడు స్వపక్షదూషకుఁడు అవిభీషణుఁడే కారణుఁడు. ఆరాక్షసాగ్రజుఁడే నిజరాజ్యకాంక్షాపరుఁడై బరుల గతింగల్పించి కులాధఃపాతంబునకుఁ దోడ్పడియె. ఓరి! విభీషణా, నీయొక్క యవివేకంబున దైతేయసమూహము కంపుటిక్కి నాశనం బొందెఁగదా. నీమాహాత్మ్యమునఁగదా లంకాపురలక్ష్మి భగ్నావశేష గోపురములు బురుజులు భాగచారి గణ నిహత ధరిత్రీ కోలాహలంబుల నాలోవుచున్నది. ఛీ! అదైత్యకులాంగారుని నామ మేల స్మరించితిని. అట్టి పంద పవిత్రమగు మాకులమున జన్మించి కులశేఖర పర్యాగత గౌరవంబు నేల నేలపాలొనరించె.

అచ్చగుచున్నది !

త్వరలో ప్రకటింపఁబడును !

అచ్చగుచున్నది ! !

త్వరలో ప్రకటింపఁబడును ! !

# నక్షత్రమాల

---

కృష్ణాపత్రిక, ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రకాశిక, ఆంధ్రపత్రికా సంవత్సరాదిసంచిక, మున్నగు వానియందు దువ్వూరు రామిరెడ్డిగారు అప్పుడప్పుడు ప్రకటించిన ఖండకావ్యములు ఈగ్రంథమున సంతరింపఁబడినవి. కవిగారి భావోన్మేషణము, వివిధ రచనాకౌశలము దెలిసికొనవలయునన్న ఈగ్రంథముఁ దప్పక చదువవలయును.

## విషయసూచిక


1. కవిమనోరథము
2. ప్రణయాంజలి
3. సంధ్య
4. కవి
5. రెడ్డికులప్రబోధము
6. కోయిల
7. స్వాతంత్ర్యరథము
8. కవితాప్రణయిని
9. కొండవీడు
10. గ్రాపదిసందేశము
11. ముదుసలిమాలతి
12. అజ్ఞాతకవి
13. సోదరీస్మృతి
14. సుయోధనుఁడు
15. మాతృపూజ
16. రాట్నపుపాట
17. జాతీయగీతము



వీరేశలింగ పుస్తక భాండాగారము

కాఁపువీధి,

నెల్లూరు.